# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 16-03-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **స్వచ్ఛాంధ్ర లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు.**
2. **సామాజిక మాధ్యమాలలో అనుచిత పోస్టులు పెట్టే వారిపై చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.**
3. **ఒక భాషను బలవంతంగా రుద్దడం లేదా ఒక భాషను వ్యతిరేకించడం సరి కాదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్ తెలిపారు.**
4. **యువతలో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.**
5. **అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు జయంతిని ఈరోజు జరుపుకుంటున్నాం..**

==========================

స్వచ్ఛాంధ్ర లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా తణుకులో ముఖ్యమంత్రి నిన్న పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని అధికారులను ఆదేశించారు. ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో పరిసరాలనూ అలాగే ఉంచుకోవాలని ముఖ్యమంత్రి తెలియజేస్తూ,

వాయిస్ ..20 సెకన్లు

--------------------------

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో శ్రీవేంకటేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నిన్న ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారికి చంద్రబాబు నాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం సాంప్రదాయబద్ధంగా వేద పండితులు కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి వారి దయతో ప్రజలు గర్వించే రాజధానిగా అమరావతి ఆవిష్కృతం కావాలని చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. స్వర్ణాంధ్ర లక్ష్యసాధనకు ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలించేలా శ్రీనివాసుడు కరుణించాలని ఈ మేరకు ఆయన సామాజిక

మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. శ్రీనివాస కల్యాణోత్సవంలో పాల్గొనడం సంతోషాన్ని, సంతృప్తినిచ్చిందని, రాజధాని ప్రాంతంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసిందని తెలిపారు.

---------------------------

సామాజిక మాధ్యమాలలో అనుచిత పోస్టులు పెట్టే వారిపై చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రి నిన్న ప్రసంగించారు. అసభ్య పదజాలానికి ఎంతమాత్రం తావులేదని చెప్పారు. మాధ్యమాల్లో జరిగే ఈ తరహా ప్రచారాలపై స్వీయనియంత్రణతో పాటు రాజ్యాంగపరమైన నియంత్రణ కూడా అవసరమని ముఖ్యమంత్రి తెలియజేస్తూ,

వాయిస్ ..31 సెకను

---------------------------

ఒక భాషను బలవంతంగా ప్రజలపై రుద్దడం లేదా ఒక భాషను వ్యతిరేకించడం సరి కాదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. భారతదేశ జాతీయ, సాంస్కృతిక ఏకీకరణ లక్ష్యాన్ని సాధించడంలో ఈ రెండు అంశాలు దోహదపడవని అన్నారు. రాజ భాష హిందీ భాష అమలు విషయంలో అసత్య కథనాలను వ్యాప్తి చేయడం సరి కాదన్నారు. భారతదేశ ఘనతరమైన భాషా వైవిధ్యాన్ని కాపాడటం కోసం బహుభాషా విధానాన్ని రూపొందించారని తెలిపారు.

---------------------------

తెలంగాణ యువతలో నైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా విద్యా శాఖ అంశంపై నిన్న ఆయన మాట్లాడుతూ, మహిళా విశ్వవిద్యాలయానికి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టినట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని విక్రమార్క తెలియజేస్తూ,

వాయిస్ ..33 సెకన్లు

---------------------------

అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు జయంతిని ఈరోజు జరుపుకుంటున్నాం.. భాషా ప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతానికి రూపురేఖలు దిద్ది.. ఆంధ్ర రాష్ట్రం సాధించుకోవడంలో కీలక భూమిక పోషించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు... ఆయన 1901 మార్చి 16న అప్పటి మద్రాసు రాష్ట్రంలో జన్మించారు. 1930లో గాంధీజీతో కలిసి ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని ఆయన జైలుశిక్ష అనుభవించారు. 1941-42 సంవత్సరాల్లో సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని..మూడుసార్లు జైలుకు వెళ్ళారు. 1952 అక్టోబర్ 10 నుంచి 58 రోజులపాటు ఆంధ్రరాష్ట్రం కోసం ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. డిసెంబర్ 15న ఆయన అసువులు బాసి అమరజీవి అయ్యారు.

---------------------------

ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యం-పీ4 విధానం ద్వారా స్వర్ణాంధ్ర-2047 లక్ష్యానికి కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విజయనగరంలోని కలెక్టర్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర-2047, శాసనసభ నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక సమావేశంలో మంత్రి

నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

వాయిస్ .. 25 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛ ఆంధ్రాకు దోహదపడాలని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన "స్వచ్ఛ ఆంధ్రా – స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో మంత్రి పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంపై ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛ నిడదవోలుకు కృషి చేయాలని తెలిపారు.

---------------------------

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా గోస్పాడు, కర్నూలు జిల్లా ఉలిందకొండలో నిన్న 41.8 డిగ్రీల సెల్సియస్ అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలియచేసింది. ఈరోజు 45 మండలాల్లో తీవ్ర వడగాలులు, 185 మండలాల్లో సాధారణ స్థాయిలు వడగాలులు వీచే అవకాశముందని తెలిపింది.

తెలంగాణ రాష్ట్రంలో ఒకటి రెండు ప్రాంతాలు మినహా అన్ని చోట్ల సాధారణం కన్నా రెండు డిగ్రీలు ఎక్కువగానే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈరోజు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశముందని తెలిపింది.

---------------------------

శ్రీకాకుళం జిల్లాలో గత సాయంత్రం జరిగిన రహదారి ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. లావేరు మండలం బుడమూరు వద్ద జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి కారు అదుపు తప్పి ప్రమాదానికి గురైందని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు పాతపట్నం మండలానికి చెందిన వారిగా గుర్తించినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

---------------------------

ప్రజలకు త్వరలోనే బేగంపేట రైల్వే స్టేషన్ ను అందుబాటులోకి తీసుకువస్తామని కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్‌లోని బేగంపేటలో 26కోట్ల రూపాయలతో రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న ఆధునీకరణ పనులను ఆయన నిన్న పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ... అమృత్ భారత్ పథకంలో భాగంగా తెలంగాణలో 40 రైల్వేస్టేషన్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. 715 కోట్ల రూపాయలతో సికింద్రాబాద్ స్టేషన్ పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ స్టేషన్‌ను మహిళలకు అంకితం చేయనున్నట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

=====================